సోమవారం 21-10-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 489 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD




మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com


## ఆదివారం 24 విమానాలకు బెదిరింపులు

### అత్యవసర తనిఖీలు చేసిన అధికారులు



**ముందడుగు జాతీయం:**

భారత్‌లో విమానయాన సంస్థలు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా బెదిరింపులు మాత్రం ఆగడం లేదు. ఆదివారం కూడా 20కిపైగా ఈ తరహా ఘటనలు నమోదయ్యాయి. ఉదయం నుంచి ఇప్పటివరకు విస్తారా, ఆకాశ ఎయిర్‌తో పాటు అనేక సంస్థల విమానాలకు ఈ తరహా బెదిరింపులు వచ్చాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం ఒక్కరోజే ఏకంగా 24 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. మిగతా 2లో



## మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలి

### త్యాగాలు చేయకుండా గొప్ప వ్యక్తులం కాలేం

### లీడర్‌షిప్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**ముందడుగు తెలంగాణ:**

త్యాగాలు చేయకుండా జీవితంలో గొప్ప విజయాలు సాధించలేమని.. గొప్ప నాయకులం కాలేమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలని చెప్పారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో నిర్వహించిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. మిగతా 2లో



నాకు అస్సలు రావాలనిపించలేదు

మిగతా 2లో




4000 అశ్లీల వీడియోలు అమ్మిన ఇంటర్ విద్యార్థి

మిగతా 3లో



చికెన్ బిర్యానీలో కప్ప కళేబరం

మిగతా 3లో



జనవరిలో మహాకుంభమేళా..!

మిగతా 4లో

## 40 శాతం కూడా రైతు రుణ మాఫీ కాలే

### (ఏఐ) అంటే (ఎనుముల ఇంటెలిజెన్స్)

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**ముందడుగు హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్లు జాతీయ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో చేసిన పోస్టుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ చేసినట్లు ఇచ్చిన ప్రకటనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రూపొందించిన చిత్రాన్ని వాడారని.. రైతుల లెక్క విషయంలోనూ సీఎం అదే టెక్నిక్ వాడారంటూ ఆరోపించారు. మిగతా 2లో



## ఢిల్లీలో కాలుష్యానికి బిజెపియే కారణం

### యమునా నదిలో విషపూరిత రసాయనాల నురగ

### ఢిల్లీ సీఎం ఆతిశీ ఆగ్రహం

**ముందడుగు ఢిల్లీ:**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు, నీటి కాలుష్యానికి బిజెపి నీచ రాజకీయాలే కారణమని ఢిల్లీ సీఎం ఆతిశీ మండిపడ్డారు. నగరంలో గాలి నాణ్యత క్షీణత మొదలవ్వడంతో కాళిందికుంజ్ వద్ద యమునా నది ఉపరితలంపై విషపూరిత రసాయనాల నురగ కనబడటంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

ముందడుగు
సోమవారం, 21-10-2024, హైదరాబాద్

# మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

"మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్‌సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతోమంది నాయకులు మనందరికీ ఆదర్శం. నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నాను. నాయకులు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం.. ఇలా అన్నీ త్యాగం చేయాలి. మంచి లీడర్ కావాంటే ధైర్యం, త్యాగం ఉండాలి. సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలి. ఐఎస్‌బీలో ఉన్న వారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు. హైదరాబాద్‌ను 600 మిలియన్ సిటీగా మార్చేందుకు మీ అందరి సహకారం కావాలి. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలి"అని రేవంత్ పిలుపునిచ్చారు.

# ఆదివారం 24 విమానాలకు బెదిరింపులు

(మొదటిపేజీ తరువాయి)

వీటిలో ఆరు విమానాలు ఇండిగో విమానయాన సంస్థకు చెందినవే ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు అత్యవసర తనిఖీలు మొదలుపెట్టారు. ఢిల్లీ నుంచి లండన్‌కు వెళ్లాల్సిన విస్తారా విమానాన్ని ఫ్రాంక్‌ఫర్ట్‌కు దారి మళ్లించారు. అక్కడే తనిఖీలు నిర్వహించి రెండు గంటల తర్వాత తిరిగి లండన్‌కు పంపినట్లు ఎయిర్‌లైన్స్ తెలిపింది. గమ్యస్థానాలు చేరుకున్న తర్వాత కూడా చాలా విమానాలకు బాంబు బెదిరింపులు అందుకున్నట్లు వెల్లడించారు. ఎయిరిండియా, ఆకాశ ఎయిర్, విస్తారా, స్పైస్‌జెట్, స్టార్ ఎయిర్, అలయన్స్ ఎయిర్‌లకు చెందిన కొన్ని విమానాలకు ఇదే పరిస్థితి ఎదురైంది.

# 40 శాతం కూడా రైతు రుణ మాఫీ కాలే

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న 40 లక్షలు అనే సంఖ్యను సీఎం రేవంత్ రెడ్డి (ఏఐ) అంటే (ఎనుముల ఇంటెలిజెన్స్)తో రూపొందించిందేనని ఎద్దేవా చేశారు. నిజానికి తెలంగాణలో ఇప్పటి వరకు రైతు రుణాలు 40 శాతం కూడా మాఫీ కాలేదని చెప్పారు.

కానీ తరుచూ నిబంధనలతోపాటు రుణమాఫీ తేదీలను మారుస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తన సొంత గ్రామం, నియోజకవర్గంలోనూ రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ విషయంలో నిబంధనలు, తేదీలు మారుతున్నాయని.. అబద్ధాలు, బూటకపు ప్రచారాలు మాత్రం నిత్యం ఎలాంటి మార్పు లేకుండా కొనసాగుతున్నాయని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో కాలుష్యానికి బిజెపియే కారణం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఆప్ అధికారంలో ఉన్న పంజాబ్‌కు క్లీన్ చిట్ ఇచ్చిన ఆతిశీ.. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించడానికి బిజెపి పాలిత రాష్ట్రాలైన హరియాణా, యూపీ కారణమని ఆరోపించారు. హరియాణాలో పంట వ్యర్థాల దహనం, డీజిల్ బస్సులు, ఇటుక బట్టీలు ఒక కారణం కాగా.. యూపీ నుంచి ఢిల్లీ ఘాజియాబాద్ సరిహద్దులోని కౌశాంబి బస్ డిపోకు వేల సంఖ్యలో డీజిల్ బస్సులు రావడం, దేశ రాజధాని పరీవాహక ప్రాంతంలో ఇటుక బట్టీలు, ఈ ప్రాంతంలోని థర్మల్ ప్లాంట్లు కూడా వాయు కాలుష్యానికి ఒక కారణంగా పేర్కొన్నారు. యమునా నదిలో పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేయకపోవడం వల్లే నదిపై నురగ ఏర్పడుతోందంటూ భాజపాపై విరుచుకుపడ్డారు. యమునా నది ఉపరితలంపై ఏర్పడిన నురగను తొలగించేందుకు ఆదివారం రాత్రి నుంచి సిలికాన్ ఆధారిత డిఫోమర్లను వినియోగిస్తామన్నారు.

# నాకు అస్సలు రావాలనిపించలేదు

## బెదిరింపుల వేళ సల్మాన్ కామెంట్స్ వైరల్

**ముందడుగు జాతీయం:**



కట్టుదిట్టమైన భద్రత నడుమ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ ఇటీవల బిగ్‌బాస్ షూట్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ షూట్‌కు సంబంధించిన ఒక ఎపిసోడ్ శనివారం ప్రసారమైంది. ముందు ఉన్నంత యాక్టివ్‌గా ఇందులో సల్మాన్ కనిపించలేదు. కంటెస్టెంట్స్ ఈ వారం మొత్తం చేసిన తప్పొప్పుల గురించి మాట్లాడుతూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఈ కార్యక్రమానికి హాజరు కాకూడదనుకున్నానని అన్నారు.

"హౌస్‌లో ఉన్నప్పుడు ఇంటి సభ్యులు ఎలాంటి ఫీలింగ్స్ చూపించినా వాటిని పట్టించుకోకూడదు. నేను కూడా ఈ రోజు ఇక్కడికి రాకూడదనుకున్నా. అస్సలు రావాలనిపించలేదు. మీతోపాటు ఎవరిని కలవకూడదనుకున్నా. కాకపోతే ఇది నా వృత్తి. కాబట్టి తప్పకుండా రావాలి. వృత్తిపట్ల ఉన్న నిబద్ధత వల్లే ఇక్కడికి వచ్చా. దీనికి పూర్తిగా కట్టుబడి ఉన్నా" అని సల్మాన్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# నేరస్థుడికి మరణశిక్ష పడేలా చూడాలి

## బద్వేల్ ఘటనపై చంద్రబాబు ఆదేశం



**ముందడుగు ఆంధ్రప్రదేశ్:**

ఇంటర్ విద్యార్థి మృతికి కారణమైన నేరస్థుడికి మరణశిక్ష స్థాయిలో శిక్ష పడేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు. "బద్వేల్‌లో యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరం. ఈ ఘటన నన్ను ఎంతగానో కలచివేసింది. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలి కావడం విచారకరం. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ కేసులో వేగంగా విచారణ పూర్తి చేసి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశించాను. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం అంటే... హంతకుడిని త్వరగా, చట్టబద్ధంగా, కఠినంగా శిక్షించడమే. అందుకే ప్రత్యేక కోర్టులో ఫాస్ట్ ట్రాక్ విధానంలో ఈ కేసు విచారణ పూర్తి చేసి నేరస్థుడికి మరణశిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ఆదేశించాను. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ ఘటనలో పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలని అధికారులకు సూచించాను" అని పేర్కొన్నారు.

# రెండు గంటల్లోనే 21 కిలోమీటర్ల పరుగు

## జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా


**ముందడుగు జమ్ముకశ్మీర్:**



జమ్మూకశ్మీర్‌లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా రెండు గంటల్లోనే 21 కిలోమీటర్లు పరిగెత్తారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 13 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 2 వేల మంది అథ్లెట్లు.. స్థానికంగా 35 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు. కశ్మీర్ లోయలో జరిగిన తొలి అంతర్జాతీయ ఈవెంట్ ఇదే. మారథాన్‌లో చురుకుగా పాల్గొన్న ఒమర్ అబ్దుల్లా అందరి దృష్టిని ఆకర్షించారు. ఎలాంటి శిక్షణ, ప్రణాళిక లేకుండా తాను ఈ మారథాన్‌లో పాల్గొన్నట్లు సీఎం 'ఎక్స్' (ట్విటర్) వేదికగా తన అనుభవాన్ని పంచుకున్నారు.

"నా జీవితంలో 13 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఎప్పుడూ పరిగెత్తలేదు. అది కూడా ఒక్కసారి మాత్రమే. ఈ రోజు చాలామంది మారథాన్‌లో పాల్గొన్నారు. ఎంతో ఉత్సాహంగా వారితో పాటు ముందుకు సాగాను" అంటూ ఒమర్ అబ్దుల్లా పంచుకున్నారు. భవిష్యత్తులో కశ్మీర్ మారథాన్ ప్రపంచంలోనే అత్యుత్తమ అథ్లెటిక్ ఈవెంట్లలో ఒకటిగా మారుతుందన్నారు.

ముందడుగు
సోమవారం, 21-10-2024, హైదరాబాద్



# 4000 అశ్లీల వీడియోలు అమ్మిన ఇంటర్ విద్యార్థి

## టెలిగ్రామ్ ద్వారా అక్రమ వ్యాపారం

**ముందడుగు ఉత్తరప్రదేశ్:**

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో 11వ తరగతి చదువుతున్న విద్యార్థి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా 4000కి పైగా చైల్డ్ పోర్న్ వీడియోలను విక్రయించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ బాలుడి గురించి తమిళనాడు పోలీసులు మొదట తెలుసుకున్నప్పుడు, వారి అధికారులు లక్నో పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు సమాచారం అందించారు. దీని తరువాత, చౌరిచౌరా నివాసి ఈ బాలుడు పోలీసుల అదుపులోకి వచ్చాడు. పోలీసులు అతడిని చైల్డ్ ప్రొటెక్షన్ హోంకు తరలించారు. నిందితుడి మొబైల్ ఫోన్ నుంచి అందిన ముఖ్యమైన సమాచారం ఆధారంగా పోలీసులు నెట్‌వర్క్ మొత్తం వెతకడం ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోరఖ్‌పూర్‌లో ఎక్కువ మంది అబ్బాయిలు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. నిందితుడు 11వ తరగతి చదువుతున్న విద్యార్థి. సోషల్ మీడియా వేదికగా రాజ్ తివారీ అనే యువకుడితో తనకు స్నేహం ఏర్పడిందని పోలీసులకు తెలిపాడు. అతని ప్రభావంతో, అతను టెలిగ్రామ్‌లోని డార్క్ వెబ్ సెల్లర్, నెకోగ్రామ్ యాప్‌లో ఖాతాను సృష్టించి అక్రమ వ్యాపారం ప్రారంభించాడు.

# చికెన్ బిర్యానీలో కప్ప కళేబరం

## గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీలో కలకలం



**ముందడుగు హైదరాబాద్:**

గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీలోని మెస్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించడం కలకలం రేపింది. బిర్యానీలో కప్పను చూసిన విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే మెస్ ఇంఛార్జీకి ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిర్యానీలో కప్ప ప్రత్యక్షం అంటూ సోషల్ మీడియాలో ఫొటోను సోషల్ మీడియాలో పంచుకోవడంతో వైరల్ అయ్యింది.

అక్టోబర్ 16న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కదాంబ మెస్‌లో చికెన్ బిర్యానీ తీసుకోగా.. అందులో కప్ప వచ్చింది. బిర్యానీలో వచ్చిన కప్ప కళేబరాన్ని ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో విషయం బహిర్గతమైంది. ట్రిపుల్ మెస్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఫుడ్ సేఫ్టీ కమిషనర్‌కు కూడా విద్యార్థులు ఫిర్యాదు చేశారు.

# రీల్స్ చేసే క్రమంలో తెగిపడిన యువకుడి తల



**ముందడుగు ఉత్తరప్రదేశ్:**

ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో ఓ యువకుడు రీల్స్ చేసే క్రమంలో అతడి తల శరీరం నుంచి తెగిపడింది. కేవలం సెకన్ల వ్యవధిలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. ఇద్దరు యువకులు ఒక భవనంలో నేలపై కూర్చొని వారి పని వారు చేసుకుంటున్నారు. మరొక యువకుడు షాప్ షెట్టర్ తెరవడానికి సిద్ధమవుతున్నాడు. మరొక యువకుడు అక్కడే నిలబడి డాన్స్ చేస్తున్నాడు. మరొక యువకుడు రీల్స్ చేస్తున్నాడు. స్లో మోషన్‌లో ఒక యువకుడు పాటకు డాన్స్ చేస్తూ తన ఎదురుగా ఉన్న గ్యాలరీలో అమర్చిన ఐరన్ నెట్టును పైకి లేపే ప్రయత్నంలో అతడు బ్యాలెన్స్ కంట్రోల్ చేయలేకపోయాడు. దీంతో అదుపు తప్పి ఆ యువకుడు కింద పడిపోయి అతని తల శరీరం నుండి వేరు అయిపోయింది. తల నుంచి మొండం తెగి అమాంతంగా కింద పడిపోయింది.

# అట్టహాసంగా గ్లోబల్ టూరిజం అవార్డుల వేడుక

## హజరైన తెలంగాణ టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు

**ముందడుగు హైదరాబాద్:**



అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగంలో శ్రేష్ఠత, వినూత్న ఆవిష్కరణలతో కృషి చేసిన సంస్థలు, వ్యక్తులను ఆసియా ప్రైమ్ మీడియా ప్రతిష్టాత్మక గ్లోబల్ టూరిజం అవార్డులతో సత్కరించింది. హైదరాబాద్‌లోని హోటల్ తాజ్ డెక్కన్ వేదికగా తెలంగాణ పర్యాటక మరియు సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ అవార్డులను అందించారు.

ఆసియా ప్రైమ్ మీడియా రీసెర్చ్ అండ్ నెట్వర్క్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దివ్య జయరామన్ ఈ అవార్డలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అవార్డులు స్వీకరించిన వారిలో నగరానికి చెందిన ఆర్ఎల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వ్యవస్థాపకురాలు అనురాధ చెట్టి, థాయిలాండ్ కు చెందిన స్వాగతం కేఫ్ మరియు రెస్టారెంట్ వ్యవస్థాపకుడు మంజూర్ మహమ్మద్, నేపాల్ కు చెందిన వెస్ట్రన్ హాస్పిటాలిటీ సీఈఓ షాలిక్ రామ్ అధికారి, మాల్దీవుల నుండి డ్రీమ్స్ గ్రాండ్ హోటల్, శ్రీలంక కు చెందిన సెలెక్ట్ శ్రీలంక హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ కసున్ దమయంత, లక్షద్వీప్ కు చెందిన కనెక్ట్ లక్షద్వీప్ సీఈఓ మహ్మద్ అల్తాఫ్ హుస్సేన్, పూణే కు చెందిన ఎంసిఎఫ్ అడ్వెంచరర్స్ వ్యవస్థాపకుడు గణేష్ భానుదాస్ బోరటే, కేరళ కు చెందిన సీక్రెట్ రూట్స్ కయాకింగ్ మేనేజింగ్ పార్టనర్ సైపుద్దీన్ ఎన్ ఎస్ తమిళనాడు కు చెందిన ఇల్లం హాస్పిటాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ విఘ్నేష్ కుమార్ శివశంకర్, హైదరాబాద్ కు చెందిన డాట్ హాలిడేస్ వ్యవస్థాపకులు శివ సుంకర మరియు పి. వెంకట కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

ముందడుగు
సోమవారం,
21-10-2024,
హైదరాబాద్



# శ్రీశైలం ఇంచార్జి ఈవోగా ఈ. చంద్రశేఖర్ రెడ్డి

ముందడుగు శ్రీశైలం:

శ్రీశైల దేవస్థానం ఈవో డి. పెద్దిరాజు బదిలీ అవడంతో ఆ స్థానంలో నూతన ఈవో వచ్చేవరకు ప్రస్తుతం శ్రీశైల దేవస్థానంలో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఈ. చంద్రశేఖర్ రెడ్డిని దేవదాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఇన్చార్జ్ ఈవోగా నియమించడం జరిగింది.

ఈ సందర్భంగా దేవస్థాన ఇంచార్జి కార్యనిర్వహణాధికారిగా ఈ.చంద్రశేఖరరెడ్డి శనివారం ఉదయం పరిపాలనాభవనములో అధికార బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు, వేదపండితులు ఇంచార్జి కార్యనిర్వహణాధికారి వారికీ వేదాశీస్సులను అందజేశారు.

## బెదిరింపుల నేపథ్యంలో
# పెరిగిన భద్రత



గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ వరుస బెదిరింపుల నేపథ్యంలో సల్మాన్‌ఖాన్‌కి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో సల్మాన్‌ఖాన్‌కు లారెన్స్ బిష్ణోయ్ ముఠా నుంచి పలుమార్లు బెదిరింపులు ఎదురయ్యాయి. రీసెంట్‌గా సల్మాన్ స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ దారుణహత్యకు గురయ్యారు. దీంతో మళ్లీ లారెన్స్ బిష్ణోయ్ పేరు తెరమీదకు వచ్చింది. దీనికి తగ్గట్టు సల్మాన్‌కు బెదిరింపులు కూడా తీవ్రమవ్వడంతో ఆయనకి భద్రత పెంచినట్టు తెలుస్తున్నది. అయితే.. సల్మాన్ సూపర్‌స్టార్ కావడంతో, ఇప్పటికే ఒప్పుకున్న కమిట్‌మెంట్స్ కారణంగా ఆయన ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఉండలేని పరిస్థితి. అందులో భాగంగానే ఆయన బిగ్‌బాస్ షూట్‌లో పాల్గొన్నారు. శనివారం ప్రసారమైన ఈ ఎపిసోడ్‌లో ముందున్నంత యాక్టీవ్‌గా సల్మాన్ కనిపించలేదు. ఆయన ఫేస్‌లో ఆందోళన ప్రస్ఫుటంగా కనిపిస్తున్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

దీనికి తగ్గట్టే కంటెస్టెంట్స్ తప్పొప్పుల గురించి మాట్లాడుతూ సర్కాస్టిగ్గా స్పందించారు సల్మాన్. 'హౌస్‌లో ఉన్న సభ్యుల భావాలను హోస్ట్‌గా నేను పట్టించుకోకూడదు. నిజానికి నేనిక్కడకు రాకూడదనుకున్నా. రావాలని అనిపించలేదు కూడా. మీతోనే కాదు, ఎవరితో కలవకూడదనుకున్నా. కానీ నా వృత్తి అందుకు అంగీకరించదు. అందుకే రాక తప్పలేదు. వృత్తి పట్ల ఉన్న నిబద్ధత వల్లే ఇక్కడికొచ్చా.' అన్నారు సల్మాన్. అందుతున్న సమాచారం ప్రకారం 60మంది భద్రతా సిబ్బంది ప్రస్తుతం సల్మాన్‌ఖాన్‌ని పర్యవేక్షిస్తున్నారు. షూటింగ్ స్పాట్‌లో ఉన్నవాళ్లను బయటకు, బయట వాళ్లను షూటింగ్ స్పాట్‌లోకి అనుమతించడం లేదని సమాచారం.



# జనవరిలో మహాకుంభమేళా..!

## ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది రాక

### ఇప్పటికే మొదలైన భద్రతా ఏర్పాట్లు

### ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించిన యూపీ సిఎం యోగీ

ముందడుగు జాతీయం:

మహాకుంభమేళా.. ఇసుక వేస్తే రాలనంతగా జనం.. ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది హాజరయ్యే భక్తులు.. కుంభమేళాలో పాల్గొనడం అనేది ప్రతి హిందువుల కల. జనవరి 13న మహా కుంభమేళా మొదలై.. ఫిబ్రవరి 26 వరకు సాగనున్నది. ప్రపంచం నలుమూలల నుంచి హిందువులు మహా కుంభమేళాకు తరలిరానున్నారు. ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మహా కుంభమేళాకు అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భారీ భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఈ సారి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఏడు అంచెల్లో భద్రత కల్పించనున్నారు. ఇందులో 37వేల మందికిపైగా పోలీసులను మోహరించనున్నారు. జాతర సమయంలో 10 రకాల భద్రతా కార్యకలాపాలను సైతం నిర్వహించనున్నారు. భక్తుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.

## శరవేగంగా సాగుతున్న పనులు

కుంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు శరవేగంగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇటీవల, సీఎం యోగి స్వయంగా ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించి మహా కుంభానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతకు సంబంధించి అధికారులతో ముఖ్యమైన సమావేశం నిర్వహించి సన్నాహాలను సమీక్షించారు. ప్రతి స్థాయిలో భక్తుల భద్రతకు సంబంధించి కచ్చితమైన మార్గదర్శకాలు జారీ చేశారు. సీఎం యోగి ఆదేశాల మేరకు అధికారులు మహాకుంభానికి ఏడు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే కాకుండా సకాలంలో స్పందించేలా ఏర్పాట్లుండాలని ఆదేశించారు.




# స్త్రీ 3 ఆగమనం షురూ..
## ఎంటైర్టైన్మెంట్ ఇంతకు మించి

'స్త్రీ' బాగా ఆడింది. నిర్మాతలకు డబ్బులు, పని చేసిన వారికి పేరు తెచ్చిపెట్టింది. మొదట్లో ఈ సినిమాకు సీక్వెల్ చేయాలన్న ఆలోచన లేదు. ఆ ఊహ కూడా ఎవరికీ రాలేదు. ఓరోజు దర్శకుడు అమర్ కౌశిక్ 'స్త్రీ 2' కథ చెప్పాడు. కాసేపు షాక్‌లో ఉండిపోయా. తను ఇంత కొత్తగా ఎలా ఆలోచించాడా?! అనిపించింది. అయితే.. ఇంతటి సక్సెస్ మాత్రం ఊహించలేదు. అసలు ఓ హారర్ కామెడీ సినిమాకు 900కోట్లు రావడమేంటి? బాలీవుడ్‌లో ఎవరికీ మింగుడు పడని విజయం ఇది.' అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్. ఇంకా ఆమె మట్లాడుతూ ' 'స్త్రీ 2' విజ యం మా టీమ్ అందరికీ సొంతం. స్క్రిప్ట్ బావుంటే కాస్టింగ్‌ను కూడా ప్రేక్షకులకు పట్టించుకోరని 'స్త్రీ 2' రుజువు చేసింది. మూడో పార్ట్‌లో ఎంటైర్టైన్మెంట్ ఇంతకు మించి ఉంటుంది. పనులు కూడా మొదలయ్యాయి. చాలా డెవలప్‌మెంట్లు జరిగాయి కూడా.' అంటూ 'స్త్రీ 3'కు సంబంధించిన అప్‌డేట్‌ని ఆడియన్స్‌కి అందించింది శ్రద్ధాకపూర్.



# అది పచ్చి అబద్ధం

ప్రభాస్, సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ పాన్ ఇండియా సినిమా 'స్పిరిట్'. ఈ ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ క్రేజీ కపుల్ కరీనాకపూర్, సైఫ్ అలీఖాన్‌లు విలన్లుగా నటిస్తున్నారంటూ ఓ వార్త గత కొన్ని రోజులుగా మీడియా సర్కిల్‌లో ఓ రేంజ్‌లో హల్‌చల్ చేస్తున్నది. దీనిపై ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చేసింది కరీనా కపూర్.

'ఇప్పటివరకూ 'స్పిరిట్' సినిమాకు సంబంధించిన ఏ ఒక్కరూ మమ్మల్ని కలవలేదు. మా మధ్య చర్చలు జరిగాయి అన్నది పచ్చి అబద్ధం.' అని తేల్చి చెప్పేసింది కరీనా. ఇంకా మాట్లాడుతూ 'సౌత్ సినిమాలో నటించాలని నాకు బలంగా ఉంది. అయితే.. నాకు తగ్గ పాత్ర రావాలి. ఆ పాత్రకు కథలో మంచి ప్రాధాన్యత ఉండాలి. అలాంటి పాత్ర వస్తే తప్పకుండా నటిస్తా. అందరూ అనుకుంటున్నట్టు 'స్పిరిట్' ఆఫర్ నా దగ్గరకు వచ్చినా.. పాత్ర నచ్చితేనే చేస్తా. మాకైతే ఎలాంటి సమాచారం లేదు' అంటూ చెప్పుకొచ్చింది కరీనా.